జగదేవపూర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

కొమురవెల్లి: ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణరావుపేట: నారాయణరావుపేటలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి) : ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అన్నదాతకు దోఖా

- రైతు భరోసా అమలు కాకపోవడంపై నిరసన వెల్లువ
- జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు, సీఎం దిష్టిబొమ్మల దహనం
- హోరెత్తిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల నినాదాలు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలు చేయకపోవడంపై నిరసనలు వెల్లువెత్తాయి. ఆదివారం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకోలు, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రూ.15వేల రైతు భరోసా ఇస్తామని, కౌలు రైతులకూ భరోసా కల్పిస్తామనే హామీ ఇచ్చి తీరా గెలిచిన తర్వాత హామీలను విస్మరించారన్నారు. వానకాలానికి సంబంధించిన రైతు భరోసా ఇక రాదని స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి ప్రకటించడం రైతులను ఘోరంగా మోసం చేయడమేనని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం పదవి నుంచి గద్దె దిగాలని డిమాండ్ చేశారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, అక్టోబర్ 20

దుబ్బాక బస్టాండ్ వద్ద రైతులతో కలిసి రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ములుగులో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మిరుదొడ్డిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తొగుట: తొగుటలో రైతులతో కలిసి ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

వర్గల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొండపాక(కుకునూరుపల్లి): కొండపాక మండలం వెలికట్ట చౌరస్తా వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రాయపోల్: దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టు చేస్తున్న పోలీసులు

కొండపాక(కుకునూరుపల్లి):కుకునూరుపల్లితో బీఆర్ఎస్ నాయకుడు దేవీ రవీందర్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి తీసుకువెళ్తున్న పోలీసులు

కోహెడలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

రాయపోల్: రాయపోల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా అడ్డుకుంటున్న పోలీసులు

మర్కూక్: మర్కూక్‌లో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నిలిచిపోయిన రోడ్డు పరిశీలన

చిన్నకోడూరులో నిలిచిపోయిన రోడ్డు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు, అక్టోబర్ 20. మండల కేంద్రం మీదుగా మైలారం కమ్మలపల్లి, అల్లిపూర్, ఎల్లాయపల్లి, కిస్టాపూర్, బెజ్జంకి, ఇల్లంతకుంట వెళ్లే రోడ్డు అధ్వానంగా మారిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఉమేశ్‌చంద్ర, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నిలిచిపోయిన రోడ్డును పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చొరవ తీసుకొని అప్పటి సీఎం కేసీఆర్‌ను ఒప్పించి సిద్దిపేట నుంచి ఇల్లంతకుంట, బెజ్జంకి వరకు డబుల్ రోడ్డు వేసి ప్రజల ప్రయాణానికి ఆటంకం లేకుండా చేయాలనే సంకల్పంతో రూ.148 కోట్లు విడుదల చేసి రోడ్డు పనులను ప్రారంభించారన్నారు. సిద్దిపేట నుంచి చిన్నకోడూరు వరకు అక్కడక్కడ రోడ్డు వేయగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రేవంత్‌రెడ్డి సీఎం కాగానే కొనసాగుతున్న పనులను నిలిపివేసి ఇక్కడి ప్రొసీడింగ్‌ను అర్ధంతరంగా రద్దు చేసి ఇక్కడి నిధులను పొన్నం ప్రభాకర్ తన సొంత నియోజకవర్గానికి తీసుకుపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గౌరవేని సుమన్, ఎల్లయ్య, రాజయ్య, మన్నె ఆనంద్, రామచ రమేశ్ పాల్గొన్నారు.

రైతు భరోసా వెంటనే అందించాలి

ముస్త్యాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా

చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 20 : బీఆర్ఎస్ పాలనలో రైతులు వ్యవసాయాన్ని పండుగలాగా చేసుకున్నారని, దీంతో ధాన్యం ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. చేర్యాల మండలంలోని ముస్త్యాల, కొమురవెల్లి మండలంలోని మర్రిముచ్చాల, మద్దూరులోని వల్లంపట్ల, ధూళిమిట్ట మండలంలోని కూటిగల్ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఏఎంసీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత, పీఏసీఎస్ చైర్మన్లు మేరుగు కృష్ణగౌడ్, నాగిళ్ల తిరుపతిరెడ్డి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది రానివ్వలేదని, రైతులకు 24గంటలు ఉచితంగా నాణ్యమైన కరెంట్ అందించామని, పెట్టుసాయం ఇచ్చామన్నారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో ఎక్కడ ఖాళీ జాగా కనబడడం లేదని, రైతులు తమ వ్యవసాయ భూముల్లో పంటలు పండిస్తున్నారని తెలిపారు.తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి చేర్యాల ప్రాంతంలోని చెరువులు నింపితే రెండు పంటలు పుష్కలంగా పండుతాయని, ఇంకా కొన్ని చెరువులు నింపలేదని వాటిలోకి గోదావరి జలాలు విడుదల చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి, డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఏపీఎంలు ప్రకాశ్, బాబురావు, శ్రీనివాస్‌రెడ్డి, ఐకేపీ సిబ్బంది, నాలుగు మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

హుస్నాబాద్‌రూరల్, అక్టోబర్ 20: మండలంలోని మహ్మదాపూర్‌లో పిట్టల రాములు అనే దివ్యాంగుడు గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రతినిధులు అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రతినిధులు సమ్మయ్య, రాజేశ్వరి, రమేశ్, వెంకటలక్ష్మి, వసంత, కనుకయ్య, రాజు, చంద్రయ్య, శ్రీను, రత్నవ్య, రాజయ్య, రాజేశం, కనుకవ్వ, అపర్ణ, రచన, రాజు, సంపత్ పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం

సిద్దిపేట,అక్టోబర్ 20: సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని సీపీ ఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలస్వామి అన్నారు. ఆదివారం అంబేద్కర్‌నగర్‌శాఖ మహాసభ చెప్యాల బాలమణి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహాసభలో శాఖ కార్యదర్శిగా సంజీవ్ కుమార్‌ను ఎన్నుకున్నారు. సీపీఎం సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి రవికుమార్, శాఖ నాయకులు ఉమామహేశ్వరి, అర్చన, క్రాంతి, బాలు, నరసింహులు, భరత్ పాల్గొన్నారు.

మాలల మహా పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ

చేర్యాలలో మాలల మహాపాదయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

చేర్యాల, అక్టోబర్ 20 : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో పిల్లి సుధాకర్ నేతృత్వంలో భద్రాచలం నుంచి ప్రారంభమై మాలల మహా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం పట్టణంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల అభ్యున్నతి కోసం, దళితుల ఐక్యత కోసం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల భవిష్యత్ రక్షణ ప్రధాన ధ్యేయంగా పిల్లి సుధాకర్ వేలాది కిలోమీటర్ల పాదయాత్ర ఈ నెల 25న ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట రాజు, నాయకులు పుట్ట మల్లికార్జున్, కల్లాటి పృథ్వీరాజ్, డివిజన్ అధ్యక్షుడు చింతల విజయ్‌కుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు పాకనాటి భాస్కర్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతాలు తదితరులు

చేర్యాల, అక్టోబర్ 20 : విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్వీ నాయకులు కృషిచేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.ఆదివారం జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లాను బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిశారు.ఇటీవల తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగిన బీఆర్ఎస్వీ రాష్ట్ర విద్యార్థి సమావేశంలో కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బీఆర్ఎస్వీ నాయకులు ఏ విధంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచనలు చేశారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు తాండ్ర సాగర్, గడ్డం నరేశ్‌గౌడ్,పోతిరెడ్డిపల్లి రాజబాబు ఉన్నారు.

కనకదుర్గ ఆలయంలో ఎమ్మెల్యేకు సన్మానం

చేర్యాల, అక్టోబర్ 20 : పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శాలువా కప్పి సన్మానించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణీశ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, ఏఎంసీ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి,రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, కందుకూరి సిద్దిలింగం, యాట యాదగిరి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

బెజ్జంకిలో యూనియన్ సభ్యుల నిరసన

బెజ్జంకి, అక్టోబర్ 20: ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో నడుపుతూ జీవిస్తున్న డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆదివారం ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇస్తామని చెప్పిన రూ.12 వేలను వెంటనే అందించాలని కోరుతూ మండలంలోని క్రాసింగ్ వద్ద ఆటోనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లను కాపాడుకుంటామని హామీ ఇచ్చిన ప్రభుత్వం హామీని తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు కనగండ్ల సురేశ్, లింగాల సురేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలి

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 20 : ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ సూచించారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సర్వీస్, లీవ్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. సమావేశాన్ని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో అహ్మద్,యాదగిరి, కృష్ణ,రవీందర్, శివలింగం,నగేశ్,ప్రవీణ్‌కుమార్,రాజమల్లు,రామచంద్రం పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

ఆకునూరులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చేర్యాల, అక్టోబర్ 20 : మండలంలోని ఆకునూరు గ్రామ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1995-96 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సన్మానించి జ్ఞాపికలు అందజేశారు విశ్రాంత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వేచరేణిలో..

మండలంలోని వేచరేణి ఉన్నత పాఠశాలలో 2000-2001 టెన్త్ చదివిన విద్యార్థులు 25 ఏండ్లు పూర్తి చేసుకోవడంతో సిల్వర్ జూబ్లీ సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు.ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల హెచ్ఎం బి.నరేందర్, టీచర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రంగధాంపల్లి రాజీవ్ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించాలి

రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకుంటున్న గ్రామస్తులు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 20 : రంగధాంపల్లి రాజీవ్ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం రంగధాంపల్లి వద్ద రోడ్డు నిర్మాణ పనులను గ్రామస్తులు అడ్డుకొని ఎన్‌హెచ్ 765 డీజీ డీఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. జాతీయ రహదారి ఎన్‌హెచ్ 765లో భాగంగా తమ గ్రామ పరిధిలో బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుంచి హుస్నాబాద్ రోడ్డులోని బ్రిడ్జి వరకు అండర్ పాస్ పనులు ప్రారంభించారని.. దీంతో ఇండ్లు, వ్యవసాయ భూములు కోల్పోతున్నామని తెలిపారు.తమ పొట్ట కొట్ట కుండా రాజీవ్ రహదారి మీదుగా ఫ్లైఓవర్ నిర్మించి గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు వంగ నాగిరెడ్డి, తిరుమల్‌రెడ్డి, కనకయ్య, శ్రీనివాస్ గౌడ్, వెంకట్‌స్వామి, రజనీకాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, దుర్గారెడ్డి, రాజు, ఆంజనేయులు, సంజీవరెడ్డి, కనకరెడ్డి పాల్గొన్నారు.

సమాజంలో మార్పునకు సాహిత్యం దోహదం

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్

హుస్నాబాద్, అక్టోబర్ 20: సాహిత్యం అనేది కేవలం చదువుకోవడానికే కాకుండా సమాజంలో మార్పునకు కూడా దోహదపడుతుందని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్‌లాల్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ రచించిన అంతరంగం పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, సీనియర్ అడ్వకేట్ గులాబీల మల్లారెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఫజల్ రహమాన్, సుద్దాల చంద్రయ్య, గడిపె మల్లేశ్, పందిల్ల శంకర్ పాల్గొన్నారు.

కవి 'అన్నవరం'కు సన్మానం

ప్రముఖ కవి, రచయిత అన్నవరం దేవేందర్‌ను హుస్నాబాద్ పట్టణ కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘం అధ్యక్షుడు బెక్కంటి భీమయ్య, ఉపాధ్యక్షుడు ఇటిక్యాల స్వామి, మొండయ్య, నమిలికొండ అయిలయ్య, పోచయ్య, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బైక్ పై నుంచి పడి వ్యక్తి మృతి

మిరుదొడ్డి (అక్బర్-భూంపల్లి) అక్టోబర్ 20: ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి ఓ వ్యక్తి పడి మృతి చెందిన సంఘటన అక్బర్-భూంపల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామ శివారులో శనివారం రాత్రి చోటు చేస్తుంది. ఆదివారం భూంపల్లి ఎస్సై వి.హరీశ్ తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం గాజులపల్లికి చెందిన నర్సింహులు (58) అక్బర్ భూంపల్లి మండలంలోని భూంపల్లికి వచ్చాడు. పనులను పూర్తి చేసుకొని గాజులపల్లికి తిరిగి వెళ్తున్న క్రమంలో బైక్‌పై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య నర్సవ్వ ఫిర్యాదు మేరుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతుడికి భార్యతో పాటు కూతురు బాల్‌లక్ష్మి ఉన్నది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దుబ్బాక ఏరియా దవాఖానకు తరలించారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సిద్దిపేట,అక్టోబర్ 20: జిల్లా కేంద్రంలోని నీలకంఠ దేవాలయంలో అఖిలభారత నీలకంఠ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు. సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నీలకంఠ సమాజం నూతన అధ్యక్షుడిగా లోక లక్ష్మీరాజం, కార్యదర్శిగా గవ్వల శంకర్, కోశాధికారిగా కడవేర్గు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత నీలకంఠ సమాజం నాయకులు కడవేరుగు నరసింహులు, యోగేశ్వర్, సురేశ్, కడవెర్గు రాజు, జనార్దన్, మల్లేశం పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో మాలలకు అన్యాయం

సిద్దిపేట,అక్టోబర్ 20: ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు చెన్నయ్య అన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైతన్య యాత్ర ఆదివారం సిద్దిపేటకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని మాలసదర్ సంగంలో సమావేశం నిర్వహించారు.సమావేశ అనంతరం చెన్నయ్య మీడియాతో మాట్లాడారు. నవంబర్ 24న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాల సంఘం నాయకులు రామస్వామి, శ్రీనివాస్, మల్లేశం,ఎల్లేశ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవం

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 20 : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1972-75 బీఎస్సీ,ఎంపీసీ బ్యాచ్ పూర్వవిద్యార్థుల స్వర్ణోత్సవం సమావేశానికి కళాశాల సమావేశ మందిరం ఆదివారం వేదికైంది.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయోధ్యరెడ్డి పూర్వవిద్యార్థులను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవంలో తెలంగాణ తొలి సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిద్ధారెడ్డి,ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ నాగభూషణం,బీజేపీ నేత వంగరామచంద్రారెడ్డి,గాల్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు కొమురవెల్లి అంజయ్య, జయసూర్య, నరసింహాచారి, గౌరయ్య,లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్, తిరుపతిరెడ్డి,అంబయ్య, వాసుదేవరావు,రామచంద్రమూర్తి, జగన్‌మోహన్ రావు,నరసింహారెడ్డి,ఎల్లారెడ్డి పాల్గొన్నారు.